నవరత్నాలతో ప్రతి కుటుంబానికీ లబ్ధి

గుడిబండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. శనివారం మోపురుగుండు, సింగేపల్లి, కూగిరనపాళ్యం, ఎస్.ఆర్.హట్టి గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఎంపీపీ రాధమ్మ, సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ళలో ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీల కతీతంగా అర్హులందరికీ న్యాయం జరిగిందన్నారు. ఈ పథకాలు అలాగే పేద ప్రజలకు కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం హామీలు నెరవేర్చిన ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయారన్నారు. పేదలకు అవసరమైన విద్య, వైద్యంపై ఎక్కువ దృష్టి పెట్టి వాటిని అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ఇచ్చిన హామీలే కాకుండా పేదలకు అవసరమైన పథకాలు అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా వైద్య సిబ్బంది ఇంటికే వెళ్లి వైద్యం చేసి తగిన మందులు పంపిణీ చేస్తారన్నారు. అనంతరం గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఇంటింటికీ కుళాయిలను ప్రారంభించారు. ఎంపీడీఓ రామారావు, ఈఓఆర్డీ నాగరాజునాయక్, సర్పంచ్‌లు యంజారేగౌడు, రంగస్వామి, లక్ష్మీనారాయణ, సతీష్, జగదాంబ, వైస్ సర్పంచ్ సన్నునింగమ్మ, సచివాలయ కన్వీనర్ కె.శివకుమార్, మండల బీసీ ఎస్సీ సెల్ కన్వీనర్లు పాండు, రమేష్, నాయకులు క్రిష్టప్ప, రామచంద్ర, శివన్న, బోరన్న, శివరాజ్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.


మోపురుగుండులో సంక్షేమ లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి


వీరాపురంలో మహిళకు బుక్‌లెట్ అందజేస్తున్న సమన్వయకర్త టీఎన్ దీపిక

సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

చిలమత్తూరు: పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్ దీపిక అన్నారు. వీరాపురం పంచాయతీలోని వీరాపురం, వెంకటాపురం గ్రామాల్లో రెండో రోజు శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమెకు ఎంపీపీ పురుషోత్తమ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఆమె ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ఆమె కోరారు. ఆమె మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల కష్టాలను తెలుసుకుని, అధికారం చేపట్టిన ప్రజల కష్టాలను పరిష్కరించిన ఏకైక ముఖ్యమంత్రి దేశంలోనే ఎక్కడా లేరని కొనియాడారు. జగనన్నపై ప్రతిపక్షాలు ఎంత బురద జల్లాలని చూసినా తిరిగి వారి మీదకే పడుతుందన్న విషయాన్ని గుర్తించాలన్నారు. 2024 ఎన్నికల్లో ఆయన మళ్లీ ముఖ్యమంత్రి అవుతారన్నారు. ఎవ్వరికి ఏ సమస్య ఉన్నా స్థానిక ప్రజా ప్రతినిధులు ద్వారా తన దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు. భవిష్యత్తులో సీఎం జగన్ ఆధ్వర్యంలో హిందూపురం నియోజకవర్గ వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు అభివృద్ధి బాటలో పయనిస్తాయన్నారు. అనంతరం ఆమె వీరాపురం, వెంకటాపురం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులతో కాసేపు సరదాగా గడిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరేష్‌కృష్ణ, సర్పంచ్‌లు లక్ష్మీపతిరెడ్డి, తిరుమలేష్, మురళి, ఎంపీటీసీ రాఘవేంద్రరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు హనుమంతరెడ్డి, దివాకర్‌రెడ్డి, నాయకులు రామకృష్ణారెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, సదాశివరెడ్డి, రాజారెడ్డి, ఈడిగ సూర్యనారాయణ, బాబేనాయక్, హరి, షాకీర్, నవాబ్, భాస్కర్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, మహేంద్రరెడ్డి, కులశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి


ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని సాహితీ గగన్ మహల్ ట్రస్ట్ సభ్యుడు, న్యాయవాది ప్రతాప్‌రెడ్డి సూచించారు. చిన్మయ సేవా ట్రస్ట్ నిర్వహణలో నడుస్తున్న చిన్మయ హరి హర విద్యాలయానికి సాహితీ గగన్ మహల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 500 ఎల్‌పీహెచ్ ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయించారు. శనివారం ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ చిన్మయ హరి హర విద్యాలయం వారు విద్యార్థుల నుంచి ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండా విద్యనందిస్తున్నారని, విద్యార్థులకు ఉపయోగపడేలా ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో విద్యాలయ కస్పాండెంట్ భీమరాజు, హెచ్‌ఎం ఉష, చిన్మయ విద్యాలయ ప్రిన్సిపాల్ నాగజ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ సరళ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు సన్మానం

లేపాక్షి: మండలంలోని గొంగటిపల్లి ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం కరణం బదిలీ కావడంతో.. . శనివారం ఆమెను గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, ఎండీఎం నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు షబీన్‌తాజ్, ఉపాధ్యాయురాలు మంజుల, వైఎస్సార్‌సీపీ నాయకుడు మధు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పంట నమోదు


ఈ క్రాప్ నమోదును పరిశీలిస్తున్న ఏఓ తిమ్మప్ప

మడకశిరరూరల్: ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన పంటలకు ఈ-క్రాప్ నమోదు పారదర్శకంగా చేయిస్తున్నామని ఏఓ తిమ్మప్ప తెలిపారు. శనివారం ఆయన మెళవాయి పంచాయతీలోని గ్రామాల్లో పంట నమోదును పరిశీలించారు. మండలంలో 7,400 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో పంట నమోదు పూర్తి చేశామన్నారు. నెలాఖరులోపు క్రాప్ నమోదు ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ప్రతిభా కారంజి పోటీల్లో ప్రతిభ


పావగడ: పట్టణ క్లస్టర్ స్థాయిలో శనివారం నిర్వహించిన ప్రతిభా కారంజి పోటీల్లో స్థానిక శ్రీ శాల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ధార్మిక పఠనంలో (అరేబిక్)-మహతాబ్(ప్రథమ), క్లే మోడలింగ్- అలియా(ప్రథమ), ధార్మిక పఠనం(సంస్కృతం)-శ్రీ విరాట్(ప్రథమ), కవిత వాచన-హారిక (ద్వితీయ), హిందీ ప్రసంగం-బిందు(ద్వితీయ), కన్నడ కంఠపాఠం-కృతిరెడ్డి (తృతీయ), హిందీ కంఠపాఠం- హితశ్రీ (తృతీయ), మిమిక్రీ- రిషిత్(తృతీయ) స్థానాల్లో గెలుపొందారు. విజేతలను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి


ఐటీ వింగ్ సంయుక్త కార్యదర్శిని అభినందిస్తున్న నియోజకవర్గ నాయకుడు వేణురెడ్డి

హిందూపురం: ఐటీ వింగ్ ద్వారా వైఎస్సార్‌సీపీ అభ్యున్నతికి విస్తృత సేవలు అందించాలని నియోజకవర్గ నాయకుడు వేణురెడ్డి సూచించారు. శనివారం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఐటీ వింగ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం.మారుతిని పార్టీ నాయకుల మధ్య ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు శివ, రామచంద్ర, సర్పంచ్ దేవరాజు, నాయకులు నాగరాజు, తిప్పేరుద్రయ్య, మహేంద్ర,నరేంద్ర, చంద్రప్ప, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ


ఎంఆర్ గొల్లహట్టి పాఠశాలలో రికార్డులు తనిఖీ చేస్తున్న ఎంఈఓ శ్రీధర్

రొళ్ల: నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టిందని ఎంఈఓ-2 శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం సీ.ఎం.ఘట్ట, సోమఘట్ట, హునిసేకుంట, ఎం.ఆర్.గొల్లహట్టి ప్రాథమిక పాఠశాలతో పాటు ఎం.రాయాపురం జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలను తనిఖీ చేశారు. సీఎం.ఘట్ట, ఎం.రాయాపురం జెడ్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. స్కూల్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను పూజిద్దాం

మడకశిర: పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను పూజిద్దామని వక్తలు పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని కాపాడాలంటూ శనివారం పట్టణంలో విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా పీఓపీ విగ్రహాలను వాడకుండా మట్టి విగ్రహాలు వాడాలంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ర్యాలీలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: రేకుటకుంట జెడ్పీఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. మట్టి గణేష్ విగ్రహాలతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మట్టి గణపతులను పాఠశాలలో ప్రదర్శనగా ఉంచారు.

అగళి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి పురవీధుల్లో ర్యాలీ చేపట్టారు. మట్టి వినాయకులను పూజించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షిద్దామని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.


మడకశిరలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ముగిసిన నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీలు


మడకశిర: క్రీడా పోటీలను నిర్వహిస్తున్న దృశ్యం


పరిగి: వంద మీటర్ల పరుగు పందెంలో పాల్గొన్న క్రీడాకారులు

మడకశిర: పట్టణంలోని జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నియోజకవర్గం స్థాయి క్రీడా పోటీలు శనివారం ముగిశాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే పోటీలను ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రాఘవయ్య ప్రారంభించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుజాత విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పోటీల్లో ఎంపికైన జట్లు జిల్లా స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటాయని నియోజకవర్గ సమన్వయకర్త ప్రకాష్‌రెడ్డి తెలిపారు. పోటీల్లో ఐదు మండలాలకు చెందిన 600 మంది బాల, బాలికలు పాల్గొన్నారు.

పరిగి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ఏపీఆర్ఎస్ కొడిగెనహళ్లి పాఠశాల క్రీడా మైదానంలో అండర్-14, అండర్-17 విభాగాల్లో నియోజకవర్గ స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మురళీధర్ బాబు, ఎంఈఓలు లక్ష్మీదేవి, శేషాచలం మాట్లాడుతూ.. జీవితంలో గెలుపోటములు సాధారణమన్నారు. ఓటమి అనేది విజయానికి సోపానంగా మలుచుకుని విజయతీరాలకు చేరుకోవాలని సూచించారు. దాదాపు 400 మందికి పైగా విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నట్లు మండల కో-ఆర్డినేటర్, సేవామందిరం జిల్లా పరిషత్ హైస్కూల్ పీడీ రహమతుల్లా తెలిపారు. ఇందులో ఎంపికైన వారు త్వరలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. 19న నియోజకవర్గ స్థాయిలో వాలీబాల్, కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్, ఖోఖో పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పీడీలు, పీఈటీల అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్, ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రెటరీ అంజన్న, నియోజకవర్గ కోఆర్డీనేటర్ రామ్మోహన్, మండల కోఆర్డీనేటర్ రహమతుల్లా, పరిగి, సేవామందిరం జెడ్పీ స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు కృపా సత్యరాజు, వెంకటేశ్వరరావు, విశ్రాంత పీడీ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

రొళ్ల: మడకశిరలో శనివారం జరిగిన నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీల్లో అలుపనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు హెచ్‌ఎం ఎస్.వెంకటేశ్వర్లు, పీఈటీ బి.డి.మంజుల తెలిపారు. అండర్-14 బాలిక విభాగం యోగాలో ఎస్.అల్మిమ, ఆర్.రమ్య, అండర్-14 ఖోఖో విభాగంలో హీనాబాను, అండర్-17 ఖోఖో విభాగంలో ఆర్.లత, అండర్-17 కబడ్డీ విభాగంలో ఆర్.లత, అండర్-17, 200 మీటర్ల పరుగు పందెంలో ఆర్.లత, అండర్-14 బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో ఆర్.లక్ష్మీ, జి.వర్షిత, ఎస్.దీపిక, అండర్-17 బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో జి.లక్ష్మీ, జి.వర్షిత, అండర్-17 షాట్‌పుట్ విభాగంలో ఎం.లహరి ప్రథమ స్థానంలో నిలిచారన్నారు.


రొళ్ల : ప్రతిభ కనబర్చిన అలుపనపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

పట్టాలివ్వాలని వినతి

సోమందేపల్లి: భూమి సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ శనివారం తహసీల్దార్ సురేష్‌కు సీపీఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. పందిపర్తి రెవెన్యూ పొలంలోని సర్వే నంబర్ 384లో ఏళ్ల తరబడి సాగులో ఉన్న వారికి 8వ విడత భూ పంపిణీలో పట్టాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పెద్దన్న, వెంకటేష్, రంగప్ప, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితి ప్రశాంతంగా జరుపుకోండి

సోమందేపల్లి: వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని తహసీల్దార్ సురేష్, ఎస్ఐ విజయ్ కుమార్ సూచించారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మండల వ్యాప్తంగా వినాయక విగ్రహా ఏర్పాటుకు అనుమతి పొందిన నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించవద్దని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్, వైస్ సర్పంచ్ వేణు, ట్రాన్స్‌కో ఏఈ సంజీవప్ప తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల: వినాయక చవితి పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని సీఐ సుబ్బరాయుడు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం వినాయక సేవ సమితి సభ్యులు, మండలంలోని సర్పంచులు, రాజకీయ పార్టీ ప్రతినిధులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీజేలు, మైకులు వాడి ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దని సూచించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.


మాట్లాడుతున్న ఎస్ఐ విజయ్‌కుమార్

'జగనన్న సురక్ష'పై విస్తృత ప్రచారం చేపట్టాలి

హిందూపురం: 'జగనన్న సురక్ష' మెడికల్ క్యాంప్‌పై ప్రజలకు అవగాహన పెంచాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ సూచించారు. శనివారం ముద్దిరెడ్డిపల్లి 36, 37 వార్డులోని సచివాలయ కేంద్రాలను ఆయన పరిశీలించారు. సచివాలయంలో హాజరు రిజిస్టర్, కార్యదర్శుల పనితీరుపై డ్యూటీ చార్టులను పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష మెడికల్ క్యాంప్‌పై ప్రజలకు అవగాహన కల్పించి, మెరుగైన వైద్యసేవలు పొందేలా చూడాలన్నారు. వార్డుల్లో ఏరియాల ప్రకారం క్యాంపులు జరుగుతాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.


కార్యదర్శులకు సూచనలిస్తున్న కమిషనర్ ప్రమోద్‌కుమార్

జగనన్న ఆరోగ్య సురక్షపై సర్వే

అగళి: స్థానిక అంబేడ్కర్‌కాలనీలో శనివారం వలంటీర్లు, ఆశావర్కర్లు జగనన్న ఆరోగ్య సురక్షపై సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా బీపీ, షుగర్, హిమోగ్లోబిన్,యూరిన్, కఫంతో పాటు మలేరియా డెంగీలాంటి ఏడు రకాల పరీక్షలు జరిపినట్లు పీహెచ్ఎన్ లక్ష్మీదేవి తెలిపారు. వైద్య పరీక్షల ఫలితాల ఆధారంగా వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేస్తామన్నారు. గ్రామాల్లో పరీక్షలు చేయించుకోని వారు ఈనెల 30న అగళి జెడ్పీ ఉన్నతపాఠశాలలో జరిగే శిబిరానికి హాజరుకావాలని డాక్టర్లు శివానంద, గాయత్రి సూచించారు.

హైకోర్టు న్యాయవాదికి సన్మానం

పెనుకొండ: ప్రపంచ న్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో శనివారం రాత్రి హైకోర్ట్ అడ్వకేట్, బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు శివరామకృష్ణను ప్రజా సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆల్‌కౌసర్ సేవా సంస్థ అధ్యక్షులు మానవహక్కుల జిల్లా నాయకులు అహ్మద్, వెంకటేసులు, రవి, నిషార్, షమీవుల్లా, యారుతిప్రసాద్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వరల్డ్ ఓజోన్ డే

హిందూపురం: వరల్డ్ ఓజోన్ డేను పురస్కరించుకుని మండలంలోని తూముకుంట చెక్‌పోస్టు ఎంపీపీ స్కూల్‌లో జెవీవీ జిల్లా పర్యావరణ కన్వీనర్, హెచ్‌ఎం బాలగంగాధర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాతావరణ కాలుష్యంతో ఓజోన్ పొర దెబ్బతింటోందన్నారు. కాలుష్యం అరికట్టేందుకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. భూతాపాన్ని తగ్గించు కోవడానికి విద్యార్థులు, గ్రామస్థులచే మట్టిలో విత్తనాలు ఉంచి బంజరు భూములు, ఖాళీ ప్రదేశాల్లో విసిరించారు.

ఆశావర్కర్‌కు పాముకాటు

గోరంట్ల: మండలంలోని బూగనిపల్లి గ్రామానికి చెందిన ఆశావర్కర్ కళావతి శనివారం పాము కాటుకు గురైనట్లు ప్రభుత్వ అస్పత్రి వైద్యులు తెలిపారు. వివరాలు.. ఆశాకార్యకర్త కళావతి తన పొలంలో వేరుశెనగ పంట తొలగిస్తుండగా పాటు కాటువేసింది. కుటుంబ సభ్యులు ఆమెను గోరంట్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. మెరుగైన వైద్య చికిత్సల కోసం 108లో పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించారు.

మట్టి విగ్రహాలతో కాలుష్య నియంత్రణ


మట్టి వినాయక ప్రతిమలను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ కార్తీక్

పరిగి: కాలుష్య నియంత్రణకు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే పూజించాలని పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. శనివారం ఆయన పరిగి మండల పర్యటనకు వచ్చారు. సేవామందిరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన వినాయక విగ్రహాలను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను వినియోగించడం వల్ల కాలుష్యం పెరుగుతుందన్నారు.

అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు సేవామందిరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను సబ్ కలెక్టర్ కార్తీక్ పరిశీలించారు. ఇప్పటికే రెండు పోలింగ్‌బూత్‌లు ఉన్నాయని, ఓటర్ల సంఖ్య పెరగడంతో మరో పోలింగ్‌బూత్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తహసీల్దారు సౌజన్యలక్ష్మిని ఆదేశించారు. రానున్న ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమాల్లో డిప్యూటీ తహసీల్దారు లక్ష్మీనరసింహ, ఆర్ఐ సిద్దేశ్వర్ పాల్గొన్నారు.

సీసీరోడ్ల నిర్మాణం పరిశీలన

అమరాపురం: ఆలదపల్లి గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను శ్రీ సత్యసాయి జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ క్వాలిటీ కంట్రోల్ డీఈ. సురేష్ బాబు, ఏఈ లక్ష్మీనారాయణ మడకశిర డీఈ మనోనాయక్‌లు శనివారం పరిశీలించారు. జిల్లా పరిషత్ నిధులతో గ్రామంలో రూ.15 లక్షల పనులను చేపట్టారు. దీంతో క్వాలీటీ కంట్రోల్ అధికారులు పనుల నాణ్యత సక్రమంగా ఉందో లేదో పరిశీలించారు. రోడ్డుపై యంత్రాల సహకారంతో క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క పంచాయతీ సర్పంచ్ గిరిజమ్మ తదితరులు ఉన్నారు.

'కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం'

లేపాక్షి: గ్రామ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేస్తామని మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో చిలమత్తూరు, లేపాక్షి మండలాలకు సంబంధించిన నాయకుల సమన్వయ సమావేశం మండల అధ్యక్షుడు రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళ సంఘం అధ్యక్షురాలు కాలువ హరిత, నాయకులు ఆదిమూర్తి, అమానుల్లా, శ్యామ్‌కిరణ్‌రెడ్డి, అన్వర్ సాబ్, ప్రభాకర్‌రెడ్డి, బాలాజీ మనోహర్, సదరుల్లా తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల పునరుద్ధరణకు చర్యలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేశ్

పావగడ: తాలూకా వ్యాప్తంగా పాడు బడిన ప్రభుత్వ పాఠశాలల పునరుద్ధరణకు త్వరిత గతిన చర్యలు చేపడతానని స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేశ్ అన్నారు. మరిదాసనహళ్లిలోఉన్నత పాఠశాలల క్రీడా పోటీలను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిదాసనహళ్లి పాఠశాల గదులు వర్షం వస్తే కారుతాయని గ్రామస్తులు తన దృష్టికి తెచ్చారని, బీఈఓ అశ్వర్థనారాయణ తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. బీఈఓ అశ్వర్థ నారాయణ, వ్యాయామ శిక్షణాధికారి బసవ రాజు, హెచ్‌ఎం రాజగోపాల్, బత్తినేని నాని పాల్గొన్నారు.

ఘనంగా హిందీ భాషా దినోత్సవం


హిందీ ఉపాధ్యాయురాలిని సత్కరిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్: స్థానిక ఎంజీఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో శనివారం హిందీ భాష వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన హిందీ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను ఎంఈఓ గంగప్ప సత్కరించారు. హిందీ భాష గొప్పతనాన్ని వక్తలు వివరించారు. అనంతరం హిందీ భాషకు విశేష సేవలందించిన సంతేబిదనూరు హిందీ ఉపాధ్యాయురాలు తాహేరా బేగంను అభినందించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్త పింఛన్ల పంపిణీ


గుండుమలలో కొత్త పింఛన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

మడకశిరరూరల్: గుండుమలలో శనివారం గ్రామ సచివాలయ కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి లబ్ధిదారులకు కొత్త పింఛన్ల పంపిణీ చేశారు. పంచాయతీలో కొత్త 19 మందికి పింఛన్లు మంజూరైనట్లు కార్యదర్శి ఆనంద్‌కుమార్ తెలిపారు.